నేటి నుంచి పత్తి కొనుగోళ్లు ప్రారంభం

దండేపల్లి, డిసెంబర్ 20 : దండేపల్లి మండలంలోని కన్నేపల్లి జిన్నింగ్ మిల్లులో సీసీఐ ద్వారా పత్తి కొనుగోల్లు ప్రారంభించాలని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు అధికారులను ఆదేశించారు. రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు సీసీఐ సీపీవో ఉదయ్ షాతో ఎమ్మెల్యే ఫోన్‌లో మాట్లాడారు. స్పందించిన అధికారులు ఈనెల 21 ఉదయం 9 గంటల నుంచి కొనుగోలు ప్రారంభిస్తామని తెలిపారు. తేమ శాతం 8 నుంచి 12శాతం వరకు ఉండాలన్నారు. క్వింటాల్‌కు రూ.7020 మద్దతు ధర ఉంటుందని తెలిపారు.

నేడు యువజనోత్సవాలు..

నస్పూర్, డిసెంబర్ 20 : యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో ఈనెల 21న జిల్లా స్థాయి యువజనోత్సవాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ బదావత్ సంతోష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కళాకారులకు జానపద నృత్యం, పాట, లైఫ్ స్కిల్స్, కాంపోనెంట్, ఫొటోగ్రఫీలలో 21న ఉదయం 11 గంటలకు జిల్లా కేంద్రంలో ఎఫ్‌సీఏ ఫంక్షన్‌హాలులో పోటీలు నిర్వహిస్తామని తెలిపారు.

సర్పంచ్ బాధ్యతల స్వీకరణ

దండేపల్లి, డిసెంబర్20: దండేపల్లి మండలంలోని పాతమామిడిపెల్లి సర్పంచ్‌గా ఎల్తపు శ్రీనివాస్ బుధవారం జీపీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. గతేడాది కొన్ని అనివార్య కారణాలతో సర్పంచ్ శ్రీనివాస్‌ను అధికారులు సస్పెండ్ చేశారు. విచారణ అనంతరం శ్రీనివాస్‌కు బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, జడ్పీటీసీ గడ్డం నాగారాణి-త్రిమూర్తి, ఎంపీడీవో మల్లేశ్, ఎంపీవో శ్రీనివాస్, ఉపసర్పంచ్ బలికొండ శ్యామల, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

దండేపల్లి, డిసెంబర్ 20: దండేపల్లి మండలంలోని పాతమామిడిపెల్లికి చెందిన నిరుపేద యువతి నిర్మల తల్లి దండ్రులు చనిపోవడంతో ఆమె వివాహానికి మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గడ్డం నాగరాణి-త్రిమూర్తి, సర్పంచ్ శ్రీనివాస్, ఉపసర్పంచ్ బలికొండ శ్యామల, నాయకులు గడ్డం రామ్‌చందర్, శేఖర్, రవి, మహేందర్, రమేశ్, మల్లేశ్, పెద్దయ్య, రాజేశ్, జనార్దన్, వార్డు సభ్యులున్నారు.

'బీఆర్ఎస్‌లోనే ఉంటా'

మందమర్రి, డిసెంబర్ 20: తాను ఏ పార్టీలో చేరనని బీఆర్ఎస్‌లోనే కొనసాగుతానని బీఆర్ఎస్ మందమర్రి పట్టణ సీనియర్ నాయకుడు కొంగల తిరుపతి రెడ్డి స్పష్టం చేశారు. తాను ఇతర పార్టీలో చేరుతున్నట్లు వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని ఆయన బుధవారం ఇక్కడ విలేకరులతో తెలిపారు.

నాలాలో గుర్తుతెలియని మృతదేహం

మంచిర్యాల ఏసీసీ, డిసెంబర్ 20ః జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డులో గల తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద వున్న నాలాలో(డ్రైనేజీ) గుర్తు తెలియని వ్యక్తి (40) మృతదేహం లభించిందని బుధవారం స్థానిక ఎస్ఐ రాజేందర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించగా మృతుడికి సంబంధించిన ఎలాంటి ఆధారాలూ లభించలేదని తెలిపారు. మద్యం మత్తులో బహిర్భుమికి వెళ్లి ప్రమాదవశాత్తు నాలాలో జారి పడి మృతి చెంది ఉంటాడని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. మృత దేహాన్ని స్థానిక ప్రభుత్వ దవాఖానలోని మార్చురీలో భద్రపరిచినట్లు, ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

బావిలో దూకి మహిళ ఆత్మహత్య

కాసిపేట, డిసెంబర్ 20 : కాసిపేట మండలంలోని దేవాపూర్‌లో బుధవారం కుసనపల్లి మల్లీశ్వరి(50) బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు దేవాపూర్ ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు...లక్షెట్టిపేట మోదెల గ్రామానికి చెందిన మల్లీశ్వరి కొడుకు సాయి కృష్ణ రెండు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అప్పటి నుంచి బాధలో ఉంది. మంగళవారం సాయంత్రం దేవాపూర్‌లో పెద్ద కూతురు శాతరాశి శైలజ ఇంటికి భర్త చంద్రయ్యతో వచ్చింది. బుధవారం ఉదయం మల్లీశ్వరి బయటకు వచ్చి బావిలో దూకింది. కుటుంబ సభ్యులు గమనించి తాడు సాయంతో బయటకు తీశారు. అప్పటికే మృతి చెందింది. ఈ మేరకు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

డీసీపీ సుధీర్ రాంనాథ్ కేకన్‌కు స్వాగతం పలుకుతున్న ఎస్ఐ రాజశేఖర్

ప్రజల మన్ననలు పొందాలి

• డీసీపీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్

రామకృష్ణాపూర్, డిసెంబర్ 20 : ప్రజలకు అందుబాటులో ఉండి చట్టపరిధిలో సమస్యలు పరిష్కరిస్తూ వారి మన్ననలు పొందేలా పని చేయడం పోలీసుల ప్రధాన లక్ష్యమని మంచిర్యాల డీసీపీ సుధీర్‌రాంనాథ్‌కేకన్ సూచించారు. బుధవారం రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. అధికారులతో కలిసి స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవరిస్తూ కేసుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకోవాలన్నారు. జాప్యం చేయకుండా పరిష్కరించాలని ఆదేశించారు. ఫంక్షనల్ వర్టికల్స్ పనితీరు మెరుగుపర్చడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలన్నారు. పాత నేరగాళ్లపై నిఘా ఉంచాలని, 100 డయల్ ఫిర్యాదులపై వేగవంతంగా స్పందిస్తూ సేవలందించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో బీట్లు, పెట్రోలింగ్ పకడ్బందీగా నిర్వహిస్తూ నేరాలను నియంత్రించాలని తెలిపారు. రోజు వారీగా వాహనాలు తనిఖీ చేస్తూ, నంబర్ ప్లేట్లు సరిగ్గా లేని వాహనాలపై నిఘా పెట్టాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని, డ్రంక్ అండ్ డ్రైవ్, ర్యాష్ డ్రైవింగ్‌పై కఠినంగా వ్యవరించాలన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా, క్రమశిక్షణతో విధులు నిర్వహించాలన్నారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాలని తెలిపారు. సైబర్ నేరాలపై ప్రజలతో పాటు యువతను అప్రమత్తం చేయాలని సూచించారు. పోలీసులు అంటే ప్రజల్లో గౌరవం పెరిగేలా ప్రతి ఒక్కరూ ప్రవర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బెల్లంపల్లి ఏసీపీ పంతాటి సదయ్య, మందమర్రి సీఐ మహేందర్‌రెడ్డి, టౌన్ ఎస్ఐ జీ రాజశేఖర్ పాల్గొన్నారు.

క్రీడల్లోనూ ముందుండాలి

• రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ జీఎం జీ స్కైలాబ్

భీమారం, డిసెంబర్ 20 : విదార్థులు చదువుతో పాటు క్రీడా పోటీల్లోనూ ముందుండాలని తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ (హైదరాబాద్) జనరల్ మేనేజర్ జీ స్కైలాబ్ పేర్కొన్నారు. భీమారం మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో బుధవారం క్రీడా సామగ్రిని విద్యార్థులకు పంపిణీ చేశారు. అడవుల సంరక్షణ, మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణపై ప్రతి విద్యార్థికీ అవగాహన ఉండాలని సూచించారు. అటవీ అభివృద్ధి సంస్థ ప్రతి సంవత్సరం ఆర్జించిన లాభాల నుంచి రెండు శాతం చొప్పున ప్రభుత్వ పాఠశాలలు, వైద్యశాలలకు అవసరమైన సామగ్రిని అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ డివిజన్ మేనేజర్ శ్రావణి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డీ విక్రమ్ కుమార్, మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ జీ సురేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భీమారం : విద్యార్థులకు క్రీడా సామగ్రిని అందిస్తున్న అటవీశాఖ అధికారులు

క్రీడల్లో రాణించాలి : డీఈవో యాదయ్య

జన్నారం, డిసెంబర్ 20 : విద్యార్థులు చదువుతో పాటుగా క్రీడల్లోనూ రాణించాలని మంచిర్యాల జిల్లా విద్యాధికారి సిగసారపు యాదయ్య సూచించారు. బుధవారం మండలంలోని కలమడుగు ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన మండల స్థాయి వాలీబాల్ క్రీడాపోటీలను ప్రారంభించారు. క్రీడలతో శారీరక దృఢత్వం, మానసికోల్లాసం కలుగుతుందని తెలిపారు. అనంతరం పాఠశాలలో లైబ్రెరీ గదిని ప్రారంభించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు ఇన్నా రెడ్డి, ఎంఈవో నడిమెట్ల విజయ్‌కుమార్, ప్రధానోపాధ్యాయుడు కట్ట రాజమౌళి, బొమ్మ రాంరెడ్డి, దాముక కమలాకర్, మామిడి నర్సయ్య, నగురి సత్యనారాయణ, చెందులాల్, మండలంలో వివిధ హైస్కూళ్లకు చెందిన ప్రధానోపాధ్యాయులు, పీఈటీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

జన్నారం : వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న డీఈవో యాదయ్య

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయండి

మన్నెగూడెంలో ధాన్యం కుప్పలను పరిశీలిస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ

నెన్నెల, డిసెంబర్ 20 : 20 రోజులుగా ధాన్యం కొనే వారు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని, వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఎంపీపీ రమాదేవి, జడ్పీటీసీ శ్యామల కోరారు. బుధవారం మండలంలోని మన్నెగూడెం గ్రామంలో రైతులు పడించిన ధాన్యం కుప్పలను వారు సందర్శించి రైతులతో మాట్లాడారు. ఇరవై రోజులుగా రాత్రి, పగలు కాపలా ఉంటున్నామని, పది రోజుల క్రితం ధాన్యం తడిసిందని తెలిపారు. అనంతరం అధికారులతో ఎంపీపీ మాట్లాడారు. వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. వారి వెంట పీఏసీఎస్ చైర్మన్ మేకల మల్లేశ్, బీఆర్ఎస్ నాయకులు రాంచందర్, ప్రతాప్‌రెడ్డి, ఎంపీటీసీ తిరుపతి, సర్పంచ్ బాపు, రైతులు పాల్గొన్నారు.

ప్రతి కూలీకి 'ఉపాధి' కల్పించాలి

• డీఆర్డీవో శేషాద్రి

బెల్లంపల్లిరూరల్, డిసెంబర్ 20: ఉపాధిహామీ పథకంలో అర్హులందరికీ పని కల్పించాలని డీఆర్డీవో పీడీ శేషాద్రి అన్నారు. బుధవారం బెల్లంపల్లి మండల పరిషత్ కార్యాలయంలోఎంపీడీవో డీ.రాజేందర్ అధ్యక్షతన ఉపాధిహామీ అధికారులు, సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి రోజూ గ్రామపంచాయతీలో 50 మంది నిరుపేదలకు ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పనుల నిర్వహణలో నిర్లక్ష్యం చేసే అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీఆర్డీవో దత్తారావు, ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస్, భీమిని ఎంపీడీవో జవహర్, బెల్లంపల్లి, నెన్నెల, భీమిని, కన్నెపల్లి, కాసిపేట, తాండూర్ మండలాలకు చెందిన ఈజీఎస్ ఏపీవోలు, టెక్నికల్ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఆర్డీవో శేషాద్రి

వైభవంగా అయ్యప్ప మండల పూజ

మంచిర్యాల ఏసీసీ, డిసెంబర్ 20 : పాత మంచిర్యాల రామాలయం శివాలయంలో బుధవారం అయ్యప్ప స్వామి మండల పడిపూజ కనుల పండువగా నిర్వహించారు. ముందుగా ఆంజనేయ స్వామి ఆలయం నుంచి దేవుళ్ల చిత్రపటాలను నగరసంకీర్తన నిర్వహించారు. అనంతరం స్వామి వారికి అర్చకులు, గురుస్వామి సంఘ నభట్ల నరహరిశర్మ ఆధ్వర్యంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు, భజనా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, ఆలయ కమిటీ డైరెక్టర్ వొడ్నాల రవీందర్, గురు స్వాములు నైనాల రమేశ్, నిమ్మరాజు సత్యనారాయణ, కొరకొప్పుల సతీశ్ గౌడ్, కట్కూరి శంకర్, బొలిశెట్టి లక్ష్మణ్, చింతకింది లింగయ్య, అంబ్రోస్, నిమ్మరాజుల కుమార్, సిరిపురం రాజేశ్ స్వాములు పాల్గొన్నారు.

మంచిర్యాల ఏసీసీ : అభిషేకం చేస్తున్న స్వాములు

జన్నారం : అయ్యప్ప స్వాములకు భోజనం వడ్డిస్తున్న సోహెల్

అయ్యప్ప స్వాములకు అన్నదానం చేసిన ముస్లిం

జన్నారం, డిసెంబర్ 20 :మండల కేంద్రంలోని పొనకల్‌కు చెందిన ముస్లిం సోహెల్ అయ్యప్ప దీక్ష చేపట్టిన భక్తులకు అతని ఇంటివద్ద భిక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వయంగా వండిన వంటలను వడ్డించాడు.

జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఆస్నాద్ విద్యార్థిని..

జీ శ్రీవర్షిణి

చెన్నూర్ రూరల్, డిసెంబర్ 20 : జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జట్టు తరపున మండలంలోని ఆస్నాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి విద్యార్థిని జీ శ్రీవర్షిణి ఎంపికైందని పీఈటీ గాజుల శ్రీనివాస్ తెలిపారు. నారాయణ పేట జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చూపిందని తెలిపారు. ఈ నెల 22 నుంచి 27వ తేదీ వరకు ఒడిషా రాష్ట్రంలోని భువనేశ్వర్‌లో జరిగే 67వ ఎస్‌జీఎఫ్ జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొననున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా శ్రీవర్షిణిని ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, సర్పంచ్ నాగభూషణం, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు నల్ల శంకర్, ప్రధాన కార్యదర్శి మైలారం శ్రీనివాస్, జిల్లా ఎస్‌జీఎఫ్ సెక్రటరీ పరిమళ, జిల్లా సీనియర్ వ్యాయామ విద్యా ఉపాధ్యాయులు కే రామ్మోహన్ రావు, రోజీ వర కుమారి, ఎండీ యాకూబ్, బండి రవి, సదానందం, జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు సిరంగి గోపాల్, పీఈటీలు చాంద్ పాషా, సాంబమూర్తి, నందం శ్రీనివాస్, కార్తిక్, గ్రామస్తులు అభినందించారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు మైలారం విద్యార్థిని

శ్రీజను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

నెన్నెల, డిసెంబర్ 20: నెన్నెల మండలం మైలారం జడ్పీఎస్ పాఠశాలకు చెందిన నాయిని శ్రీజ అనే పదవ తరగతి విద్యార్థిని రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల హెచ్ఎం చంద్రశేఖర్, పీఈటీ సాంబమూర్తి తెలిపారు. ఈ నెల 18న మంచిర్యాల ప్రగతి స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి అండర్-17 బాలికల కబడ్డీ పోటీలలో శ్రీజ ప్రతిభ కనబర్చింది. జిల్లా స్థాయిలో జరిగిన పోటీల్లో మైలారం బాలికల జట్టు ద్వితీయ స్థానంలో నిలిచిందని తెలిపారు. ఈ నెల 19న జరిగిన ఆదిలాబాద్ జోనల్ స్థాయిలోనూ శ్రీజ ఉత్తమ ప్రతిభ కనబర్చడంతో ఈ నెల 21 నుంచి 23 వరకు హన్మకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైందని తెలిపారు. శ్రీజను ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్ తాడూరి భాస్కర్ అభినందించారు.

ఘనంగా డబ్ల్యూపీఎస్‌జీఏ వార్షికోత్సవం

శ్రీరాంపూర్, డిసెంబర్ 20 : శ్రీరాంపూర్ ఏరియా వర్క్‌పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్(డబ్ల్యూపీఎస్‌జీఏ) వార్షికోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియంలో జనవరి 18, 19, 20 రోజుల్లో కోలిండియా హాకీ పోటీలు నిర్వహించనున్నట్లు జీఎం సంజీవరెడ్డి తెలిపారు. 19 రకాల క్రీడా పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. క్రీడా పోటీల విజేతలకు జీఎంతో పాటు అధికారుల సంఘం అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్, ఎస్వోటూ జీఎం రఘుకుమార్, డీవైజీఎం అరవిందరావు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూపీఎస్‌జీఎ కార్యదర్శి పాలకుర్తి రాజు, తదితరులున్నారు.

నెన్నెల సహకార సంఘం చైర్మన్, వైస్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం

నెన్నెల,డిసెంబర్ 20: నెన్నెల వ్యవసాయ పరపతి సహకార సంఘం చైర్మన్ మేకల మల్లేశ్, వైస్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్‌పై సంఘం డైరెక్టర్లు కలిసి అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించారు. బుధవారం సంఘంలోని 8 మంది డైరెక్టర్లు తీర్మాన ప్రతిని జిల్లా సహకార అధికారికి అందజేశారు. పాలక వర్గ సభ్యులు రాజ్‌కుమార్, గట్టు మల్లేశ్, చీర్ల రామక్క, పోచిరెడ్డి, మెండె నర్సయ్య, లింగయ్య, రాజమౌళి, శారద ఉన్నారు.

మల్లన్నకు బోనాలు..

నెన్నెల, డిసెంబర్ 20: మండలంలోని నందులపల్లి రాఘుల మల్లన్న ఆలయం భక్తులతో కిటకిటలాడింది. వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు ఆలయ సమీపంలో వంటలు చేసి నైవేద్యాలు, బోనాలు సమర్పించారు. అనంతరం తులాభారం, అన్న సంతర్పనలతో ఆలయం సందడిగా మారింది. ఒగ్గుకళాకారుల ఆట, పాటలు ఆకట్టుకున్నాయి.

గురుచరిత్ర సప్తాహం ప్రారంభం

ప్రవచనం చేస్తున్న వేమారపు మహేశ్వర్ శర్మ

చెన్నూర్ టౌన్, డిసెంబర్ 20 : చెన్నూర్ పట్టణంలోని అంబా అగస్త్యేశ్వరాలయం (శివాలయం)లో బుధవారం నుంచి దత్త (గురు)చరిత్ర సప్తాహం ప్రారంభమైంది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఏటా మార్గశిర మాసంలో నవమి తిథిన ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి దత్త పౌర్ణమి రోజున ముగించడం ఆనవాయితీ. గురుచరిత్ర 26వ తేదీ వరకు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. వేమారపు మహేశ్వర శర్మ వారం పాటు పారాయణం చేయనున్నారు. 63 ఏళ్లుగా మేడి చెట్టు కిందే గురు చరిత్ర పారాయణం చేస్తున్నట్లు తెలిపారు.

ఎల్ఐసీలో వేతన సవరణ వెంటనే చేపట్టాలి

• మంచిర్యాలలో ఉద్యోగులు, అధికారుల నిరసన ప్రదర్శన

మంచిర్యాలలో నిరసన తెలుపుతున్న ఎల్ఐసి ఉద్యోగులు

మంచిర్యాలటౌన్, డిసెంబర్ 20: ఎల్ఐసీ సంస్థలో వేతన సవరణ సత్వరమే చేపట్టాలని జీవిత బీమా సంస్థ మంచిర్యాల శాఖ ఉద్యోగులు, అధికారులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బీమా సంఘాల జాయింట్ ఫ్రంట్ ఆధ్వర్యంలో ఉద్యోగులు, అధికారులు మంచిర్యాల ఎల్ఐసీ ఆఫీసు ఎదుట బుధవారం నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీమా అధికారుల సంఘం నాయకులు సంజీవయ్య, మల్లేశ్, బీమా ఉద్యోగుల సంఘం నాయకులు ఆర్. రాజేశం, ఎం. రామదాసు, వికాసాధికారుల సంఘం నాయకులు సతీశ్, ప్రభాకర్, నరేశ్, మాలతీదేవి, సుష్మ, శైలజ, పద్మావతి, శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, సత్యనారాయణ, సౌమ్య, జగదీశ్వర్, హిమశ్రీ, మౌనిక, సోనీ తదితరులు పాల్గొన్నారు.

చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ల కోసం పాదయాత్ర

పాదయాత్రలో పాల్గొన్న బీసీ నాయకులు

మంచిర్యాల అర్బన్, డిసెంబర్ 20 : బీసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ల సాధన కోసం మంచిర్యాల పట్టణంలోని ఐబీ చౌరస్తా నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు బుధవారం పాదయాత్ర నిర్వహించారు. బీజేపీ ప్రభుత్వం బీసీల ఆగ్రహానికి గురకాక ముందే బీసీలకు రావాల్సిన ప్రజాస్వామ్య వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సంఘం లక్ష్మణ్, రాష్ట్ర నాయకులు గజ్జెల్లి వెంకన్న, పట్టణ అధ్యక్షుడు బోడెంకి మహేశ్, శ్రీపతి రాములు, కొమ్ము రాజన్న, కీర్తి భిక్షపతి, ములుగురి వెంకటేశ్, గుండా రాజమల్లు, అంకం సతీశ్, బోరే శేఖర్, రవీందర్, చెంద్రగిరి చంద్రమౌళి, బైర మల్లేశ్, వలస శ్రీనివాస్, బొప్పా అంజన్న, అన్నారపు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి

జాతీయ సంఘాలకు ఓట్లు అడిగే హక్కు లేదు

• కారుణ్య నియామకాలు అమలు చేసిన తెలంగాణ తొలి సీఎం కేసీఆర్‌కే మద్దతుగా నిలవాలి

• టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు సురేందర్‌రెడ్డి

మాట్లాడుతున్న టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు సురేందర్‌రెడ్డి

శ్రీరాంపూర్, డిసెంబర్ 20 : సింగరేణి కార్మికులను ఓటు అడిగే హక్కు జాతీయ కార్మిక సంఘాలకు లేదని టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు కే సురేందర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం శ్రీరాంపూర్ ఎస్ఆర్పీ 1 గనిపై పిట్ కార్యదర్శి ఎంబడి తిరుపతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏరియా చర్చల ప్రతినిధి పెట్టం లక్ష్మణ్‌తో కలిసి సురేందర్‌రెడ్డి మాట్లాడారు. సింగరేణిలో ఉద్యోగాలు కల్పించింది కేసీఆర్ ప్రభుత్వమేనని సంస్థలో పనిచేస్తున్న 20 వేల మంది యువ కార్మికులకు తెలుసన్నారు. కారుణ్యంతో నేడు సింగరేణి కళకళలాడుతుందన్నారు. యువ కార్మికులు కేసీఆర్ నాయకత్వాన్ని బలపరిచి టీబీజీకేఎస్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో బ్రాంచ్ కార్యదర్శి గడ్డం మహిపాల్‌రెడ్డి, అడ్డు శ్రీనివాస్, ఏరియా చర్చల ప్రతినిధి వెంగళ కుమారస్వామి, పిట్ కార్యదర్శి మహేందర్‌రెడ్డి, నాయకులు తిరుపతిరావు, అన్వేశ్‌రెడ్డి, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

టీబీజీకేఎస్‌నే గెలిపించాలి

కాసిపేట, డిసెంబర్ 20 : సింగరేణిలో వారసత్వ ఉద్యోగాలు సాధించిన ఘనత టీబీజీకేఎస్, కేసీఆర్‌దేనని టీబీజీకేఎస్ ఏరియా మాజీ ఉపాధ్యక్షుడు జే రవీందర్ పేర్కొన్నారు. బుధవారం మందమర్రి ఏరియాలోని కాసిపేట 2 ఇంక్లైన్ గనిపై టీబీజీకేఎస్ గేట్ మీటింగ్ నిర్వహించారు. గతంలో కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారమే కారుణ్య నియామకాలు చేపట్టి, జాతీయ సంఘాల కుట్రను కూడా భగ్నం చేసి కార్మికుల కుటుంబంలో ఉద్యోగ కల్పన చేసి సంతోషాన్ని నింపారన్నారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ కాసిపేట 2 ఇంక్లైన్ పిట్ కార్యదర్శి కారుకూరి తిరుపతి, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ సారంగపాణి, వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్ సెగ్గం శ్రీనివాస్, రాజేందర్, మస్క రమేశ్, రాజు, కమల్, రవి, కిరణ్, శివ, మని బాబు, పోశం, అచ్చ ప్రదీప్, కార్మికులు పాల్గొన్నారు.

వారసత్వ హక్కును పోగొట్టింది జాతీయ సంఘాలే..

కాసిపేట, డిసెంబర్ 20 : సింగరేణిలో జాతీయ కార్మిక సంఘాలు వారసత్వపు ఉద్యోగాల హక్కును పోగొడితే, తిరిగి కారుణ్య నియామకాలను తీసుకువచ్చి 12000 మంది మన పిల్లలకు ఉద్యోగాలను టీబీజీకేఎస్ సాధించిందని టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్ పేర్కొన్నారు. బుధవారం మందమర్రి ఏరియాలోని కాసిపేట 1వ గనిపై టీబీజీకేఎస్ ఏరియా కార్యదర్శి వొడ్నాల రాజన్న అధ్యక్షతన గేట్ మీటింగ్ నిర్వహించారు. 3400 పెండింగ్‌లో ఉన్న ఉద్యోగాలను డిపెండెంట్లకు టీబీజీకేఎస్ వచ్చేలా కృషి చేసిందన్నారు. 3800 నూతన ఉద్యోగాలు, 600 మంది డిస్మిస్ కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకున్నారని తెలిపారు. లాభాల వాటా 16 శాతం నుంచి 32 శాతానికి పెంపు, కార్మిక కుటుంబాలకు కార్పొరేట్ వైద్యం, రూ.10 లక్షల ఇంటి రుణానికి వడ్డీ తిరిగి చెల్లించడం జరిగిందన్నారు. గని ప్రమాదంలో మరణించిన కార్మికులకు రూ.20 లక్షల మ్యాచింగ్ గ్రాంట్, ఇలాంటి ఎన్నో హక్కులను టీబీజీకేఎస్ కల్పించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు ఓ రాజశేఖర్, వొడ్నాల రాజన్న, బైరి శంకర్, బండారి రమేశ్, శ్రీనివాస్, కార్మికులు పాల్గొన్నారు.

ఐఎన్టీయూసీకి ఓటమి భయం పట్టుకుంది..

శ్రీరాంపూర్, డిసెంబర్ 20 : సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీ ఓటమి భయంతో ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకొని కోర్టుద్వారా ఎన్నికలు వాయిదా వేయించాలని కుట్ర ప